పాలకుర్తి వాణి
మన పల్లె.. మన ముచ్చట్లు




సంపుటి : 01 | సంచిక : 218 | వరంగల్ | శుక్రవారం, 22 మే 2026 | పేజీలు : 02



# వానకొండయ్య గుట్ట మైనింగ్ పర్మిషన్ రద్దు చేయాలి

## కలెక్టర్‌కు మాజీ మంత్రి ఎర్రబెల్లి వినతి

**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ జిల్లా, దేవరుప్పుల మండలం లకావత్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వానకొండయ్య లక్ష్మి నరసింహ స్వామి స్వయానా కొలువైన క్షేత్రం మైనింగ్ మాఫియా చేతిలో పడి ఉనికి కోల్పోతుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఘాను దేవరుప్పుల మండల బిఆర్ఎస్ బృందంతో కలిసి మెమోరాండం అందజేసి గుట్ట మీద జరుగుతున్న మైనింగ్ పర్మిషన్ ను రద్దు చేయాలని కోరారు. గుట్ట వద్ద మైనింగ్ పనులు జరుగుతే అ దేవాలయం ఉనికి కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ పనులను ఆనాటి సీఎస్ సోమేశ్ కుమార్ కి చెప్పి పర్మిషన్ రద్దు చేయించి దేవస్థానం యొక్క మనుగడను కాపాడి 2 కోట్ల రూపాయలతో దేవాలయ అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. మళ్లీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల అ యొక్క పనులను తిరిగి మొదలుపెట్టారని మండిపడ్డారు. గుట్ట వద్దకు బిఆర్ఎస్ నాయకులు పనులను అడ్డుకావడానికి వెళ్తే మా నాయకుల మీద కేసులు పెట్టి, నోటీసులు పంపించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఏది ఏమైనా వానకొండయ్య గుట్ట మైనింగ్ పనులు ఆపకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్యర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. వీటితో పాటు పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని కూడా ప్రభుత్వం తొందరగా కొనుగోలు చేయాలని కోరారు. అలాగే మాదాపురం గ్రామంలో ఎస్సీ కాలనీలో 30 డబుల్ బెడ్ రూం ఇండ్ల మూడవ విడత బిల్లులు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**పాలకుర్తి వాణి, హనుమకొండ :** హన్మకొండలోని జనగామ జిల్లా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కార్యాలయంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై పార్టీ ముఖ్య నేతలతో జరిగిన కీలక సమావేశంలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నిర్మాణాన్ని గ్రామ స్థాయి నుంచి మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని పిలుపునిచ్చారు.ప్రతి కార్యకర్త పార్టీ సైనికుడిగా బాధ్యత తీసుకుని గ్రామ గ్రామాన, ఇంటింటికీ వెళ్లి సభ్యత్వ నమోదు చేపట్టి ప్రజలను బీఆర్ఎస్ కుటుంబంలో భాగస్వాములను చేయాలని సూచించారు.అదేవిధంగా బూత్ స్థాయి కోఆర్డినేటర్లకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు కార్డు అందజేసి, పార్టీలో గౌరవం, గుర్తింపు పెంపొందించేలా చర్యలు తీసుకుంటామని ఎర్రబెల్లి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తో పాటు, తాటికొండ రాజయ్య, వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, ఆరూరి రమేష్, నన్నపునేని నరేందర్, సుధీర్ కుమార్, నాగుర్ల వెంకన్న, వాసుదేవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు మరువలేం..



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధి 35వ వర్ధంతి వేడుకలు జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్య నారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాపాక నాయకులు మాట్లాడుతూ... దేశంలో సమాచార సాంకేతిక అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు మారావలేనివి అని కొనియాడారు. యువతకు ఆధునిక సాంకేతిక విద్యా, కంప్యూటర్ విప్లవానికి ఆయన వేసిన పూనాధుల వల్లే నేడు భారత దేశం ఐటి రంగంలో అగ్రగామి నిలిచిందన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ మార్కెట్ చైర్మన్ లావుడియా మంజులా భాస్కర్ నాయక్, కొడకండ్ల మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవ రావు, ఐలమ్మ మార్కెట్ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, పోగు శ్రీనివాస్, భూమా రంగయ్య, చిలువేరు కృష్ణమూర్తి,గడ్డం యాక సోమయ్య, లోనే శ్రీనివాస్, జలగం కుమార్, పెనుగొండ రమేష్, గాదెపాక భాస్కర్, ఏలూరి యాకన్నా, పసులాది వెంకటేష్, ఐలేష్ యాదవ్, ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ల ప్రమాణ స్వీకారం

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన గద్వాల విజయ్యలక్ష్మి కి టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకార మహోత్సవంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల సాధికారత, సంక్షేమం కోసం మహిళా కమిషన్ మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. అలాగే సభ్యులుగా కానేపల్లి శంకరమ్మ , సనావత్ రాధాబాయి , చిట్యాల శ్వేత కి కూడా హృదయపూర్వక అభినందనలు తెలిపారు .మహిళల హక్కుల పరిరక్షణతో పాటు వారి అభివృద్ధికి మహిళా కమిషన్ కీలక పాత్ర పోషించాలని అని అన్నారు.





# అర్హులైన జర్నలిస్టులను అక్రిడిటేషన్ కార్డులు

- **సమాజానికి ఉపయోగపడే వార్తలు అందించాలి**
- **జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**పాలకుర్తి వాణి, జనగామ :** జిల్లాలో 2026-2028 సంవత్సరానికి సంబంధించిన మీడియా అక్రిడిటియేషన్ కార్డుల జారీ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటియేషన్ కమిటీ చైర్మన్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అక్రెడిటేషన్ కార్డుల ప్రక్రియపై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లా మీడియా అక్రిడిటియేషన్ కమిటీ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ దరఖాస్తుల సంఖ్య, పరిశీలన విధానం గురించి డీపీఆర్ఓని అడిగి తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన జర్నలిస్టులకే అక్రిడిటియేషన్ కార్డులు జారీ చేయాలని సూచించారు. వృత్తి ప్రమాణాలు, అనుభవం, సంస్థ గుర్తింపు వంటి అంశాలను ప్రామాణికంగా పరిగణించాలన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, బాధ్యతాయుతంగా నిజమైన సమాచారాన్ని ప్రజలకు అందించాలన్నారు. అక్రిడిటియేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, ప్రతి దశలో పారదర్శకత పాటించాలని తెలిపారు. డీపీఆర్ఓ బండి పల్లవి, డీఎం ఆర్టీసీ స్వాతి, అక్రిడిటియేషన్ కమిటీ సభ్యులు ఇ.మల్లా రెడ్డి, ఎస్.భిక్షపతి, ఉప్పలంచి నరేందర్, కొత్తపల్లి కిరణ్ కుమార్, వి.మధు, జాల రమేష్, యూ.మహేష్, నీల నరేష్ బాబు, అబిద్ ఫైసల్ ఖురేషి పాల్గొన్నారు.



# కవి సంగిశెట్టి శ్రీనివాస్‌కు సన్మానం

**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ కవులు కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో కవులు, సాహిత్య ప్రముఖులను ఘనంగా సత్కారించారు. తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో జనగామ కవులు ప్రత్యేకంగా సన్మానాలు అందుకున్నారు. గురువారం తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి చేతుల మీదుగా కవి, తెలంగాణ చరిత్ర పరిశోధకుడు సంగిశెట్టి శ్రీనివాస్‌ను సన్మానించి ఆయన సాహిత్య సేవలను కొనియాడారు. ఐక్యవేదిక 7వ వార్షికోత్సవం సందర్భంగా అభినందన కల్చరల్ సొసైటీ ప్రొఫెసర్ తాటికొండ వెంకట రాజయ్య స్మారక అవార్డును ఆయనకు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జి.కృష్ణ, పెట్లోజు సోమేశ్వరాచారి, అయిలా సోమనర్సింహాచారి, కవులు గుడిపల్లి నిరంజన్, పెబ్బేటి మల్లికార్జున్, బడేసాబ్ తదితరులు పాల్గొన్నారు. మరో కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో జనగామలో విస్తృత స్థాయిలో సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న కవులు కళాకారుల



ఐక్యవేదికకు నెల్లుట్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నెల్లుట్ల రవీందర్ రావు చొరవతో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సహాయ కార్యదర్శి బేతి వీరారెడ్డి 10వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షుడు జి. కృష్ణ, ప్రధాన కార్యదర్శి పెట్లోజు సోమేశ్వరాచారి, కోశాధికారి అయిలా సోమనర్సింహాచారిని ఘనంగా సత్కారించారు. సత్కార గ్రహీతలు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కళాకారుడు ఓంకార్ రాజు కూడా పాల్గొన్నారు.

WANTED
విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341